క్లుప్తంగా

16న జాతీయ లోక్ అదాలత్

కమలాపురం : మార్చి 9వ తేదీన జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసినట్లు కమలాపురం జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ ఎన్.లావణ్య మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపారు. న మహా శివ రాత్రి, ప్రభుత్వ సెలవు కారణంగా కోర్టు ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెజిస్ట్రేట్ అందులో పేర్కొ న్నారు. కక్షిదారులు ఈ విషయాన్ని గమనించి మార్చి 16న జరిగే లోక్ అదాలత్‌ను సద్వి నియోగం చేసుకోవాలని మెజిస్ట్రేట్ తెలిపారు.

ముళ్ల కంపల తొలగింపు


ఎనుగువారిపల్లె దారిలో కంపలు తొలగిస్తున్న జేసీబీ

పెండ్లిమర్రి : మండలంలోని ఎనుగువారిపల్లె, తుమ్మచెట్లపల్లె గ్రామానికి వెళ్లె దారిలో మంగళ వారం ముళ్ల కంపల తొలగింపు పనులు చేప ట్టారు. రహదారి కంప చెట్లతో నిండిందని స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించడంతో ఆయన సొంత ఖర్చుతో జేసీబీ సాయంతో ముళ్లపొదలను తీయించారు. గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రామాలకు చేరువగా తపాలా సేవలు


మాట్లాడుతున్న తపాలా అధికారి కిరణ్‌కుమార్

ఎర్రగుంట్ల : తపాలా సంక్షేమ పథకాలు ప్రజ లకు తెలియజేసి గ్రామాలకు సేవలు చేరువ చేయాలని విజయవాడ సర్కిల్ తపాలా ఏడీ జీ.హనీ అన్నారు. యర్రగుంట్ల పట్టణంలోని ఏఎండీఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పోస్టల్ సేవింగ్ ఖాతాలు, జీవిత బీమాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ సబ్ డివిజనల్ అధికారి సుశీల్ కుమార్, ప్రొద్దుటూరు ఎస్పీ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు

సిద్దవటం : మండలంలోని వంతాటిపల్లి గ్రామ సమీపంలో లంకమల అడవుల్లో వెలసిన శ్రీని త్యపూజాస్వామి కోనలో ఈ నెల 7వ తేదీ నుంచి జరిగే మహా శివరాత్రి ఉత్సవాలకు కడప ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతామని కడప ఆర్టీసీ డిపో మేనేజర్ కె. దిలేశ్వరరావు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం సిద్దవటం గ్రామ శివారులో ఉన్న ఈద్గా మైదా నాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భాకరాపేట, పంచలింగాల వద్ద ఆర్టీసీ కంట్రోల్ పాయింట్లను ఏర్పాటు చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ కన్యాకు మారి, ఏడీసీ ఫక్రుద్దీన్, కె.వి. మల్లికార్జునరావు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రెటరీ బాలవెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఉపాధి హామీ పనులు


వివరాలు తెలుసుకుంటున్న ఏపీడీ నాగరత్నం, తదితరులు

సింహాద్రిపురం : చేసిన పనుల్లో ఎలాంటి తప్పిదం లేదని ఉపాధి హామీ ఏపీడీ నాగరత్నం అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ (ఓపెన్ ఫోరం) సభ నిర్వహించారు. ముందుగా ఏపీడీ నాగరత్నం తనిఖీ బృందంతో గ్రామాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండ లంలో మొత్తం 1533 పనులు జరిగాయి. ఈ పనులకు గానూ కూలీలకు రూ.3,76,82,277లు సామగ్రికి 7,28,49,798లు ఖర్చు చేసినట్లు వివ రించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ యోగాంజనే యరెడ్డి, ఎంపీడీఓ సాల్మన్ రాజు, విజయభా స్కర్ కుమార్, లక్ష్మీనారాయణ, రామ్మోహన్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, జయభారతి, వెంకటసు బ్బమ్మ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

కడప వైఎస్సార్ సర్కిల్: భవన నిర్మాణ కార్మి కుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ ఉద్దె మద్దిలేటి అన్నారు. మంగళవారం నగరంలోని హోచిమన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1996వ సంవ త్సరంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయగా ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2009 సంవత్సరంలో మన దివం గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సం క్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకు న్నారన్నారు. సమస్యలపై 29న కడప కలెక్టరేట్ దగ్గర జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికులకు వారు పిలుపునిచ్చారు.

వైభవం.. రంగనాథస్వామి కల్యాణం


మంగళస్వరూపునిగా సతీసమేత శ్రీరంగనాథుడు


కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తాదులు

రాత్రి గజవాహనంపై భక్తులకు దర్శనం

పులివెందుల టౌన్ : పులివెందుల పట్టణంలోని పూలంగళ్ల వద్ద శ్రీరంగనాథుని ఆలయంలో స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళ వారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకులు కృష్ణరాజేష్ శర్మ ఆధ్వర్యంలో కల్యాణాన్ని శాస్త్రోక్తం గా వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండువగా నిర్వహించారు. శాశ్వత కల్యాణ ఉభయదారులు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందిన చల్లా నారాయణస్వామి, ఉమాదేవి దంప తులు, కుటుంబ సభ్యులచే స్వామి కల్యాణాన్ని జరి పించిన పురోహితులు మంగళ సూత్రాలను భక్త లకు చూపించి స్వామి చేతికి తాకించి అమ్మవార్ల మెడలో వేశారు. సతీ సమేతుడైన శ్రీరంగనాథుని ముగ్ధమోహన రూపాన్ని చూసి భక్తులు తరించారు. చల్లా రమేష్‌బాబు, సుధా దంపతులు రూ.80వేలు విలువచేసే తిరునామం బహుకరించారు. సాయం త్రం స్వామివారు సతీ సమేతుడై గజ వాహనంపై పట్టణ పురవీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కాయకర్పూరాలను సమర్పించారు.

నేడు బ్రహ్మరథోత్సవం:
బ్రహ్మోత్సవాలలో భాగంగా 7వ రోజు బుధవారం ఉదయం రంగనాథస్వామి బ్రహ్మ రథోత్సవం (తేరు)నిర్వహించ నున్నారు. తిరుణాలను తిలకిం చేందుకు, ఆ దేవ దేవుడిని దర్శించుకునేందుకు జిల్లా నుంచేకాకుండా ఇతర జిల్లాలనుండి భక్తులు తరలి రానున్నారు. బ్రహ్మరథం ఉత్సవంలో ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పా ట్లను ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, ఈఓ రమణలు పర్యవేక్షిస్తున్నారు.

ఘనంగా వేంకటరమణుడి కల్యాణం :
పులివెందుల నడిబొడ్డున వెలసిన శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటరమణుడి ఆలయంలో జరు గుతున్న బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగి శాయి. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు వరదాచా ర్యులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయంలో చలువ పందిళ్లు, పచ్చని తోరణాలు, వేదమంత్రో చ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ పద్మావతీ సమేత శ్రీవేంకటరమణ స్వామి కల్యాణం భక్తకోటి పులకించేలా అంగరంగవైభవంగా జరిగింది. భూలోక వైకుంఠాన్ని తలపించింది.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడండి

జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి


మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి

వేంపల్లె : వేంపల్లె పట్టణం, గ్రామీణ ప్రాంతాలలోబీ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి సూచిం చారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళ వారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అం శాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. జగనన్న లేఔట్‌లో జిల్లా పరిషత్ బాలికల, బాలుర పాఠశాలలో తాగునీటి సౌకర్యంలేదని ఎంపీటీసీలు సభ దృష్టికి తెచ్చారు. రెండు పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. రవికుమార్‌రెడ్డి స్పందిస్తూ ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటుచేసిన కాంట్రాక్టర్‌కు నిధులు మంజూరు చేయకపోవడంతో మరమ్మతులు చేయడానికి ముం దుకు రావడంలేదన్నారు. ఐసీడీఎస్ సునీత మాట్లాడుతూ నాడు – నేడు కింద 14 అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మిస్తున్నామని, పౌష్టికాహారం తోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలు జరిగితే సమాచారం ఇవ్వాలని ప్రజాప్రతినిధులను కోరారు. బక్కన్నగా రిపల్లెలో ఎస్సీ కాలనీలో వీధిలైట్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదని సర్పంచ్ మల్లయ్య అన్నారు. నీటి సరఫరాకు విద్యుత్తు సమస్యలు లేకుండా అధి కారులు చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ కోరారు. వైఎస్.మదీనాపురంలో మసీదు పైన వెళుతున్న విద్యుత్ లైన్‌ను మార్చాలని కోరినా పట్టించుకో లేదని ఎంపీటీసీ ఖాన్ సభ దృష్టికి తెచ్చారు. ఆర్టీసీ బస్టాండు వెనుక వైపు వీధిలో విద్యుత్ లైన్ మార్చాలని మణిగోపాల్‌రెడ్డి కోరారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు రూ.3.56కో ట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు ఉపాధి సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మల్లికార్జు నరెడ్డి, ఎంపీటీసీలు భారతి, పద్మా జయలక్ష్మీదేవి, కటిక చంద్రశేఖర్, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రహమతు ల్లాఖాన్, బ్రహ్మయ్య, ఎంహెచ్ హబీబ్, మణిగోపా ల్‌రెడ్డి, సర్పంచులు మునయ్య, మల్లయ్య, డాక్టర్ స్వాతిసాయి, విద్యుత్ శాఖ జేఈలు శివ, దినేష్, ఏఈ వన్నూరప్ప, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు టైలరింగ్, బ్యూటీ పార్లర్ మేనే జ్‌మెంట్‌లలో 30 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలపారు. మార్చి 4వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ శిక్షణకు 18 నుంచి 45 సంవ త్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారన్నారు. ఆసక్తిగల మహి ళలు శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 94409 05478, 99856 06866 నెం బర్లలో సంప్రదించాలన్నారు.

నేమ్ బోర్డులు ఉర్దూలోనూ ఉండాలి


ఆర్టీసీ చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న రూటా నేతలు

కడప ఎడ్యుకేషన్: రాష్ట్రంలో 80 లక్షల మంది ఉర్దూ మాతృభాషను కలిగి ఉన్నారని వారందరిని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ ఆర్టీసీ బస్సులన్నింటి పైన ఉర్దూ భాషలో నేమ్ బోర్డులను రాయించాలని రూటా నాయకులు కోరారు. ఈ విషయమై మంగళవారం రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సమన్వయ కర్త మహమ్మద్ ఆయూబ్, రాష్ట్ర ఉర్దూ లెక్చరర్స్ విం గ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసీవుల్లా బక్తియారి సాహెబ్‌లు కడప కార్యాలయంలో చైర్‌పర్సన్ మల్లి కార్జునరెడ్డిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 80 లక్షల మంది ఉర్దూ మాతృభాషను కలిగి ఉండటం తోపాటు లక్షల సంఖ్యలో విద్యార్థులు ఉన్నారన్నారు. వారందరి కోసం ఆర్టీసీ బస్సులపై ఉర్దూభాషలో పేర్లను రాయించాలని కోరారు. కార్యక్రమంలో రూటా జిల్లా ప్రధాన కార్యదర్శి జాకీర్ హుస్సేన్, రాష్ట్ర కన్వీనర్ షాబుద్దీన్ షేక్, నగర కార్యదర్శి హిఫాజతుల్లా తదితరులు పాల్గొన్నారు.

విజయవాడకు తరలిన జనం


తరలి వెళుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సిద్ధమవుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పులివెందుల టౌన్ : గెలుపే ధ్యేయంగా ప్రజలను సంసిద్ధం చేసేందుకు మంగళగిరిలోని సి.కె.కన్వెన్షన్ హాల్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి పులివెందుల వైఎస్సార్‌సీపీ నేతలు తరల వెళ్లారు. రానున్న సార్వత్రిక ఎన్నిక లకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తూ విజ యమే లక్ష్యంగా వ్యూహాల అమలుకు తీసుకో వాల్సిన వివరించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారని నాయకులు తెలిపారు. వెళ్లిన వారిలో వైఎ స్ఆర్‌సీపీ నాయకులు వరప్రసాద్, చిన్నప్ప, హాలు గంగాధరరెడ్డి, పార్నపల్లె కిశోర్, చంద్రమౌళి, సాం బశివారెడ్డిలతోపాటు నాయకులు, శ్రేణులు ఉన్నారు.

కమలాపురం నుంచి..
కమలాపురం : విజయవాడలో జరిగే మేము సిద్ధం కార్యక్రమానికి మండలానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం తరలివెళ్లారు. వైఎ స్సార్‌సీపీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశా నికి కమలాపురం మండల నాయకులు ఉత్తమా రెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, శ్రీరాం రమణ, దాసరి సురేష్ యాదవ్ తదితరులు తరలి వెళ్లారు.

సోదర భావంతో మెలగాలి

ధార్మిక వేత్త హాఫీజ్ మహమ్మద్ యాకూబ్ జామయి


మాట్లాడుతున్న ధార్మికవేత్త హాఫీజ్ మహమ్మద్ యాకూబ్ జామయి

వేంపల్లె : ప్రతి ఒక్కరూ తోటి వారితో సోదర భావంతో మెలిగినప్పుడు సమాజ సంస్కరణ సాధ్యపడుతుందని ప్రముఖ ధార్మికవేత్త హాఫీజ్ మహమ్మద్ యాకూబ్ జామయి అన్నారు. స్థానిక మసీదు వద్ద ఏర్పాటు చేసిన ధార్మిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవుడు తమ తల్లిదండ్రు లపట్ల, తన భార్య పిల్లలపట్ల సద్భావంతో మెలిగి అల్లాహ్ ఆజ్ఞను శిరసా వహించాలన్నారు. ఖురాన్‌లో మానవ జీవనానికి మార్గనిర్దేశకాలైన ఎన్నో విషయాలు పొందుపరిచారని, వాటిని ఆచరించడం ద్వారా క్రమశిక్షణ, దైవస్మరణ, విధే యత, ఆరోగ్య పరమైన జీవనం లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో అబుహురైరా మదని, హనీఫ్ మదని, అబ్దుల్ రహమాన్, బషీర్ అహమ్మద్ జామయి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి రోడ్లతో రైతులకు ఊరట


గతంలో ఉన్న గతుకుల రోడ్డు


ఉపాధి హామీ నిధులతో వేసిన గ్రావెల్ రోడ్డు

సింహాద్రిపురం : పల్లెల్లో రహదారులను ఉపాధి హామీ నిధులతో బాగు చేయిస్తున్నారు. మండలం లోని పలు గ్రామాల్లో తమ పొలాలకు వెళ్లే దారులు సరిగా లేక రైతులు నడిచేందుకు ఇబ్బంది పడ్డారు. అయితే వీరి పొలాల రహదారులు బాగు చేసేందుకు ఉపాధి హామీ నిధులు మంజూరు చేయాలని, మట్టి రోడ్లు వేయాలని కేంద్ర ప్రభుత్వానికి నాయకులు విన్నవించారు. దీంతో ఉపాధి హామీ పథకం కింద మండల వ్యాప్తంగా గ్రావెల్ రోడ్లు, ఎన్ఆర్‌జీఎస్ కింద రైతుల కోసం దాదాపు 53 చోట్ల పొలాలకు దారులు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.5.12 కోట్లు మంజూరు చేసింది. అనంతరం శరవేగంగా ఆయా గ్రామాల్లో వ్యవసాయ రోడ్లు పూర్తవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఎలాంటి ఇబ్బందులు లేవు



గత 20 ఏళ్ల నుంచి నంద్యాలంపల్లె - సుంకేసుల మార్గంలోని మా పొలాలకు వెళ్లే దారి కంప చెట్లతో నిండి ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నడవడానికి కష్టంగా ఉండేది. ప్రస్తుతం మట్టి రోడ్డు వేసి రోలర్ తిప్పడంతో హైవే మాదిరిగా రహదారిగా మారింది. మా పొలాలకు దారి వేయడంతో చాలా సంతోషంగా ఉంది.
– బి.విశ్వనాథరెడ్డి, రైతు, నంద్యాలంపల్లె

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్ కొండారెడ్డి


ఉక్కుశిలవాండ్లపల్లె వద్ద మహిళల సమస్యలను తెలుసుకుంటున్న వైఎస్.కొండారెడ్డి

చక్రాయపేట : అక్క చెల్లెమ్మలు, అవ్వా తాతలు, రైత న్నలకు మేలు చేసిన జగనన్నను ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చక్రాయపేట మండల ఇన్‌ఛార్జి వైఎస్.కొం డారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఉక్కుశిలవాం డ్ల పల్లె, హరిజనవాడ, కె.వడ్డెపల్లె, కొండుగారిపల్లె గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గడప గడ పకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సం క్షేమ పథకాల ద్వారా జగనన్న ప్రభుత్వంలో జరిగిన లబ్ధిని అందరికీ వివరించాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో అక్కచెల్లెమ్మలకు జరిగిన మోసాన్ని గుర్తు చేసుకోవాలని ఆయన వివరించారు. ఈ కార్య క్రమంలో ప్రసాదరావు, సభాపతినాయుడు, శివప్ర సాదరెడ్డి, మాధవి బాలకృష్ణ, పురుషోత్తం నాయక్, గంగయ్య, చలపతినాయుడు, రాఘవరెడ్డి, జనార్దన రెడ్డి, పుల్లారెడ్డి, తిరుపతయ్య, చెన్నకృష్ణారెడ్డి, శివా రెడ్డి, శివశంకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి,తోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్నికల విధుల నిర్వహణ


మాట్లాడుతున్న ఈఆర్‌ఓ చంద్ర మోహన్

కమలాపురం : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాం టి ప్రలోభాలకు లొంగకుండా, నిష్పక్షపాతంగా, పార దర్శకంగా విధులు నిర్వర్తించాలని ఈఆర్‌ఓ చంద్రమో హన్ సూచించారు. స్థానిక డిగ్రీ కళాశాల భవనంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల సెక్టోరల్, పోలీస్ అధికారులకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈఆర్‌ఓ మాట్లాడుతూ శిక్షణలో చెప్పిన అంశాలను తప్పకుండా పాటించి విధులు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది అన్ని రూట్‌లలో పోలింగ్ స్టేషన్లను సందర్శించి శాంతి భద్ర తల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. షెడ్యూల్ విడుదల కాగానే ఎన్నికల నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్) అమల్లోకి వస్తుందని, 24 గంటల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీల ఫ్లెక్సీలు, పోస్టర్లు తొలగించాలన్నారు. నాయకులు ఖర్చు చేసే ప్రతి పైసా రికార్డు చేయాలన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్స్ ఓబులేసు, ఫయాజ్, చంద్ర ఓబుళరెడ్డి, షాబు ద్దీన్, రామ సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, విష్ణు వర్ధన్ తది తరులు ఎన్నికల అంశాలపై శిక్షణనిచ్చారు. అన్ని మం డలాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు


సమావేశంలో మాట్లాడుతున్న శాంతికళ

ఎర్రగుంట్ల : యర్రగుంట్ల పట్టణ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని యర్రగుంట్ల యూహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి సూచించారు. యర్ర గుంట్ల ఆస్పత్రిలో మంగళవారం పల్స్ పోలియోపై సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన ప్రతి బిడ్డ నుంచి ఐదేళ్ల పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్ర మంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టరు జ్యోత్స్న, సిబ్బంది పాల్గొన్నారు.

పోలియో బారి నుంచి రక్షిద్దాం
జమ్మలమడుగు : 0–5 సంవత్సరాల లోపు చిన్నా రులందరినీ పోలియో బారి నుంచి రక్షిద్దామని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శాంతికళ పేర్కొన్నారు. పట్ట ణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఆరోగ్య సిబ్బం దితో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పట్టణంలోని 4930 మంది పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ ఆఫీసర్ ఖాదర్‌బాషా, తాహీరా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి

పులివెందుల రూరల్ : పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజు పేర్కొన్నారు. కడప రోడ్డులో ఉన్న సుమారు 50 ఎకరాలలో రూ.500 కోట్లతో నిర్మిస్తున్న వైఎస్సార్ ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలిం చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన మార్చి మొదటి వారంలో ఉంటుందని.. ఆయన వచ్చే నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అంబకపల్లె రోడ్డులోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న మినీ సెక్రటేరియల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సి పల్ వైస్ చైర్మన్ హాఫీజ్, పాడా ఓఎస్డీ అనిల్‌కుమా ర్‌రెడ్డి, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బీ ఈఈ సిద్దా రెడ్డి, డీఈ జగదీశ్వరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, తహసీల్దార్ రమేష్‌బాబు పాల్గొ న్నారు.

త్వరితగతిన పూర్తి చేయండి
వేంపల్లె : మండలంలోని పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ రామరాజు అధికారులను ఆదేశించారు. పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి జరుగుతున్న అభి వృద్ధి పనులను ఆయన పరిశీలించారు. జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, ఆర్అండ్‌బీ ఈఈ సిద్ధారెడ్డి, డీఈ చంద్రశేఖరరెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గండి ఆలయ నిర్మాణ పనులు వేగవంతం

కలెక్టర్ విజయరామరాజు


గండిలో ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయరామరాజు

చక్రాయపేట : గండి వీరాంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ విజ యరామరాజు అన్నారు. పులివెందుల అనిల్‌కుమార్ రెడ్డితో కలిసి ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆయన దర్శించుకొన్నారు. ఆలయ సహాయ కమిషనర్ అల వలపాటి ముకుందరెడ్డి, చైర్మన్ కావలి కృష్ణతేజ తది తరులు వారికి స్వాగతం పలికారు. అర్చకులు కేసరి, రాజారమేష్, రాజగోపాలాచార్యులు ఆలయ సంప్ర దాయం ప్రకారం స్వాగతించి పూజలు చేయించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఆలయ పనులను కలె క్టర్ పరిశీలించారు. పనులు నత్తనడకన జరుగుతుండ డంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. త్వరలోనే సీఎం చేతులమీదుగా ఆలయం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్ రెడ్డి,ఏఈ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

తొండూరుకు కలెక్టర్ రాక
తొండూరు : మండలంలోని మల్లెల సమీపంలో నిర్మిస్తున్న బీసీ గురుకుల పాఠశాలను కలెక్టర్ విజ యరామరాజు మంగళవారం రాత్రి పరిశీలించారు. మల్లెల–తొండూరు మధ్యలో రూ. 50 కోట్లతో నిర్మిస్తున్నటు వంటి బీసీ మహిళా గురుకుల పాఠశా లను సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో కలె క్టర్ విజయరామరాజు ముందుగా వచ్చి పెండింగ్ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని ఆదే శించారు. అలాగే పాడా ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డి, రవీందర్‌రెడ్డితో సీఎం పర్యటనపై చర్చించారు.

గండి ఆంజనేయస్వామికి రూ.14 లక్షల ఆదాయం
చక్రాయపేట : గండి వీరాంజనేయ స్వామి సన్నిధిలో ఏడాది కాలం కొబ్బరి చిప్పల సేకరణకు టెండర్ నిర్వహించడం ద్వారా ఆలయానికి రు.14,20,516 ఆదాయం వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. రెండు సార్లు వాయిదా పడిన తర్వాత జరిగిన టెండర్లలో జ్ఞానేశ్వర్ నాయుడు, శ్రీనివాసులరెడ్డి కొబ్బరి చిప్పల సేకరణ హక్కును, కూరగాయల సరఫరా టెండర్‌ను రాశినేన రాణి దక్కించుకున్నారు.

సిండికేట్‌గా మారడంతోనే
తలనీలాల టెండర్‌కు సరైన ధర రాకపోవడంతో వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. తల నీలాల టెండర్లలో పాల్గొన్న వారు సిండికేట్‌గా మారడంతో ధర దక్కలేదు. కేవలం రు.64 లక్షల వరకు పాడి అంతా మిన్నకుండి పోయారు. దీంతో అధికారులు సదరు తలనీలాల టెండరును మరోసారి వాయిదా వేశారు. చెన్నైకి చెందిన వ్యాపారి రు.80 లక్షల వరకు వేలం పాటలో పాడాలని తన అనుచరులకు సూచించినట్లు తెలి సింది. పోటీల్లో పాల్గొన్న మరో వ్యక్తి అతడిని ఫోన్‌లో బెదిరించడంతో సదరు వ్యక్తి తన అనుచ రులను వెనక్కు పిలిపించారనే ఆరోపణలున్నాయి. దీంతో తక్కువ ధరకు పాడేందుకు సిండికేట్‌గా మారారని తెలిసి అధికారులు వాయిదా వేసినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో చైర్మన్ కావలి కృ ష్ణతేజ, కడప దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్, పాలకమండలి సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.